వాకింగ్ ట్రాక్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రూ.కోటి రుడా నిధులతో శరవేగంగా జరుగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందు వరుసలో నిలబెడుతున్నామన్నారు. గ్రామంలో ఉన్న చెరువును అందరికీ ఉపయోగకరంగా ఉండేలా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పార్కుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

పరిశీలిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

వెల్లుల్లి ధరలకు రెక్కలు

- కేజీ రూ.400
- అదే దారిలో జీలకర్ర
- కిలో రూ.600 పైమాటే
- బెంబేలెత్తిపోతున్న సామాన్యులు

ప్రజాశక్తి-రామచంద్రపురం, మండపేట

ఒకవైపు నిత్యవసర వస్తువుల సరుకులు రోజురోజుకు పెరుగుతుంటే మరోవైపు వంటల్లో ముఖ్యమైన వెల్లుల్లి జీలకర్ర ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. కిలో వెల్లుల్లిపాయల ధర ఐదు నెలల క్రితం రూ. 60 నుంచి రూ.70 ఉండగా ప్రస్తుతం కిలో రూ.400కు చేరింది. దీంతోపాటుగా కూరల్లో నిత్యం వాడే జీలకర్ర ధర రూ.600 కు చేరుకుంది. మసాలా దినుసులు ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్యులు వీటిని కొనుగోలు చేయాలంటే అడలిపోతున్నారు. అయినా వంటల్లో ఉపయోగించే వెల్లుల్లి జీలకర్రలు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటికి మార్కెట్లో డిమాండ్ పెరగడంతో పాటు ఉత్పత్తి తగ్గటం ప్రధాన కారణంగా ధరల పెరుగుదలకు దోహదపడినట్లు తెలుస్తుంది.

మధ్యప్రదేశ్ నుంచి సరఫరా అవుతున్న వెల్లుల్లి

దేశంలో పండుతున్న వెల్లుల్లి పాయల పంటలో 67 శాతం మధ్యప్రదేశ్ పండితుండగా, రాజస్థాన్ 16 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 7 శాతం పంటను పండిస్తున్నాయి ఇటీవల వెల్లుల్లి ఉత్పత్తిలో భారీ తగ్గుదల ఉండటంతో పాటు వీటి వాడకం ఎక్కువైంది. దీంతో పాటు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు కూడా పెరగడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు వ్యాపారస్తులు తెలియజేస్తున్నారు.

గుజరాత్ నుంచి సరఫరా అవుతున్న జీలకర్ర

అదేవిధంగా జీలకర్ర గుజరాత్ రాష్ట్రం నుండి 70 శాతం ఉత్పత్తి అవుతుంది మిగిలినది రాజస్థాన్, పశ్చిమబెంగాల్, కర్ణాటక ,మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ నుండి లభిస్తుంది. ప్రతి ఏడాది పంట ఉత్పత్తి తగ్గడంతో పాటు జీలకర్ర వాడకం అధికం కావడంతో రూ.150 నుంచి రూ. 200 ఉండే జీలకర్ర రూ.600 చేరుకుంది. ప్రతి ఆట జీలకర ఉత్పత్తి జనవరి ఫిబ్రవరి నెలలో ఎక్కువగా ఉంటుందని కొత్త జీలకర్ర మార్కెట్లోకి వస్తే మరి కొంత ధర తగ్గే అవకాశం ఉందని వ్యాపారస్తులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా రోజురోజుకు పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని సామాన్యులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వెల్లుల్లి

జీలకర్ర

ఆకాశాన్నంటుతున్న అల్లం ధర

అన్ని రకాల వంటకాలలో మసలతో కలిపి విరివిరిగా వినియోగించే వెల్లుల్లి, అల్లం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. హోల్‌సేల్ మార్కెట్లో అల్లం ధర రూ.120 కాగా రిటైల్ మార్కెట్లో రూ.140 పలుకుతోంది. అదే విధంగా వెల్లుల్లి రిటైల్ మార్కెట్లో రూ.400 వరకు పలుకుతుంది. ప్రధానంగా ప్రజల అవసరాల మేరా అల్లం, వెల్లుల్లి అందుబాటులో లేకపోవడం ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో వాటి ధరలు అధికంగా ఉంటున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

అంతేకాకుండా భూగర్భ జలాలు అంతరించిపోతుండడంతోనే పంట దిగుబడి తగ్గుతుందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ప్రధాన మార్కెట్లో అల్లం ధర కేజీ రూ.150 నుంచి రూ.160 పలుకుతుండగా రైతు బజార్లో రూ.125 పలుకుతోంది. గతంలో దీని ధర రూ.250 నుంచి రూ.280 రూపాయలు వరకు పలకడం గమనార్హం. ఈ నేపథ్యంలో మార్కెట్ లలో రూ.10కు అల్లం ముక్క దొరకడంలేదు. వెల్లుల్లి ప్రధాని మార్కెట్లో రూ.400 వరకు పలుకుతుండగా రైతు బజార్లో దీని జాడ కనబడడం లేదు. వీటితోపాటు సమానంగా పప్పు దినుసులు ధరలు కొండెక్కడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా అల్లం, వెల్లుల్లి ధరలను దష్టిలో ఉంచుకుని కొందరు నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేస్తున్నారు. మరో రెండు నెలల్లో కొత్త పంట వస్తుందని అప్పటినుంచి వెల్లుల్లి ధరలు స్థిరంగా ఉంటాయని ప్రస్తుతం మరింత పెరిగిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని పలువురు చెబుతున్నారు.

వంతెనకు రక్షణ గోడలు నిర్మించాలి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద, సీతానగరం, తాపేశ్వరం, అర్తమూరు, చిన్నద్వారపూడి, మారేడుబాక తదితర గ్రామాల్లో ఉన్న వంతెనలకు రక్షణ గోడలు నిర్మించాలని ఆప్రాంతాల ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ గ్రామాల్లో ఉన్న వంతెనలకు రెండు వైపులా రక్షణ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వారు అంటున్నారు. మండలంలోని తాపేశ్వరం గ్రామంలో నాలుగు విగ్రహాల జంక్షన్ వద్ద ఉన్న వంతెన సుమారు ఏడు ఏళ్ల క్రితమే భారీ వాహనాలు ఢీకొనడంతో రక్షణ గోడలు కూలిపోయాయి. దీనికి సమీపంలోనే ఉన్న కాలినడక వంతెన రక్షణ గోడలు విరిగిపోయాయి. ఇక్కడ ఉన్న రెండు కాలనీల ప్రజలు మెయిన్ రోడ్డుకు వెళ్లేందుకు ఈ వంతనలే ఆధారం. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా మండపేట నుంచి మారేడుబాక వెళ్లే ప్రధాన రోడ్డులోని పంటకాలపై ఉన్న వంతెనకు రెండు వైపులా రక్షణ కూడా లేకపోవడంతో ప్రమాద భరితంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా మండపేట నుంచి అర్తమూరు గ్రామానికి వెళ్లే రోడ్డులో తుపాకులు తూము వద్ద వంతెనకు ఒకవైపు రక్షణ కూడా లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అర్తమూరు రోడ్డులో రక్షణ గోడ లేని వంతెన

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ముమ్మడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తిల్లకుప్ప గ్రామంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించి మూడు ఇల్లు తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకొన్న ఎంఎల్ఎ సతీష్ కుమార్ సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శిం చారు. రూ25 వేల సహాయాన్ని ఆయన అందజేశారు. అలాగే ప్రభుత్వం ద్వారా బాధితుల కు ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం అందజేశారు. ఆలాగే ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా బాధితులకు హైజానికి కిట్లు, వంట సామ గ్రి, నిత్యావసర సరుకులు, రైసు 25 కేజీలు, టార్పాలిన్, కూరగాయల కిట్లను రెడ్ క్రాస్ ప్రతినిధులు చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ, పిన్నమరాజు వెంకటపతిరాజు, సతీష్‌రాజు అందజేశారు కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, సర్పంచ్ కడియం తమయ్య, సొసైటి అధ్యక్షులు వెంకటేశ్వరావు, రేవు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావరాలు అందజేస్తున్న ఎంఎల్ఎ సతీష్

'వన్నెచింతలపూడి' సొసైటీ ఛైర్మన్‌గా రఘురాజు

ప్రజాశకి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం వన్నె చింతలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఛైర్మన్‌గా జంపన సీతా రామరాజు (రఘురాజు)ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు డైరెక్టర్‌లుగా పరమట రామకృష్ణ, కేతా సత్యవతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, పలు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సీతారామరాజు(రఘురాజు)

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి 'స్పందన జగనన్నకు చెబుదాం' కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు కోరాలని విజ్ఞప్తి చేశారు.

నాటకంలో ఒక సన్నివేశం

అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సంఘం శరణం గచ్ఛామి అను దశ్య రూప నాటక ప్రదర్శన హైదరాబాద్ వారిచే నిర్వహించారు. ఈనాటకంలో నటించిన సీనియర్ అంబేద్కర్‌గా ముదునూరి జగ్గరాజు, జూనియర్ అంబేద్కర్‌గా ప్రశాంత్, రమాబాయ్‌గా రోజా, గాంధీ పాత్రలో మనోహర్ తదితరులు నటించారు. శివ ప్రసాద్ దర్శకత్వం వహించగా, రచయితగా కె.దేవేంద్ర సంగీత దర్శకులుగా ఇస్మాయిల్ గోనాల్, సినీ మ్యూజిక్ డైరెక్టర్ రవికళ్యాణ్ వ్యవహరించారు. నాటక ప్రదర్శన అనంతరం అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు స్థానిక పెద్దలు నటీనటులను సత్కరించారు. ఈ మండలంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రూప్-2 ప్రిపేర్ అవ్వటానికి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, ఎంపిపి మోర్త రాణి మిరియంజ్యోతి, బీర సత్య కుమారి, విత్తనాల శ్రీనివాసరావు, హైస్కూల్ హెచ్‌ఎం వీధి సురేష్ బాబు, వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన యువజన సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలుని వైద్యానికి ఆర్థిక సాయం

- రూ.1.50 లక్షలు అందజేసిన (1995-96)

టెన్త్ బ్యాచ్ మొగలికుదురు హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-రాజోలు

రెండు కిడ్నీలు పాడయిపోయి కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజోలు మండలం పొన్నమండ గ్రామానికి చెందిన బాలుడు బళ్ల రామ్ యోచన్‌కు మొగలికుదురు జెడ్‌పి ఉన్నత పాఠశాల (1995-96) టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 1.50 లక్షల సాయం ఆదివారం అందజేశారు. వీరంతా 30 సంవత్సరాల తర్వాత కొందరు స్నేహితులు ద్వారా ఫోన్ నెంబర్లు సేకరించి వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి ప్రతి ఏడాది గెట్ టు గెదర్ ఏర్పాటు చేసుకోవాలని, సేవా కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈక్రమంలో నగరం ఎడ్యుకేర్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థి బళ్ళ రామ్ యోచన్‌కు రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి కాకినాడ ఆసుపత్రిలో డయాలసిస్ పొందుతున్నాడని కోళ్ల నవ్య సాయిశ్రీ అనే ఇంటర్ మీడియట్ విద్యార్థిని పెట్టిన పోస్టు గ్రూప్ సభ్యుల దృష్టికి వచ్చింది. ఫిబ్రవరి 15 లోపు బాలునికి కిడ్నీ ట్రాన్స్ ఫ్లాంటేషన్ చేయాలని అందుకు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. బాలుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన పూర్వ విద్యార్థులు బొక్కా శ్రీను, మామిడి సూర్య భగవాన్, అలీ అబ్బాస్ చొరవతో స్నేహితులు అంతా కలసి బాలుని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్షా 50 వేల విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని పొన్నమండ గ్రామం వెళ్లి రామ్ యోచన్ కుటుంబానికి అందిచారు. ఈ సందర్భంగా పలువురు గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, ఆపదలో ఉన్న వారి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ముప్పై ఏళ్ల తర్వాత గ్రూపు సభ్యులుగా ఏర్పడి తొలి అడుగు సేవా కార్యక్రమంతో ప్రారంభించిన వీరిని బాలుని కుటుంబసభ్యులు ,గ్రామ పెద్దలు, ఎడ్యుకేర్ విద్యా సంస్థల యాజమాన్యం అభినందించారు.

బాలుని కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

క్రేన్ ఓనర్స్, ఆపరేటర్ల ఆత్మీయ సమావేశం

- నూతన కార్యవర్గం ఎన్నిక
- సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

ఉభయగోదావరి ఉమ్మడి జిల్లాల క్రేన్ ఓనర్స్, ఆపరేటర్స్, హెల్పర్స్ ఆత్మీయ సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సుబ్బారావు అధ్యక్షత వహించగా ఉభయ గోదావరి జిల్లాల సిఐటియూ నాయకులు నూకల బలరామ్, కర్రి నాగేశ్వరరావు, ప్రతాప్, భాస్కరావు, ఉత్తరాంధ్ర క్రేన్ యూనియన్ నాయకులు శరత్, సైనా రవికుమార్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారున. క్రేన్ ఆపరేటర్లు, ఓనర్స్, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. రాబోయే కాలంలో ఈ సంక్షేమ సంఘాన్ని అభివృద్ధి పరచుకోవాలని, దాని కోసం ప్రతి ఒక్క క్రేన్ వర్కర్స్‌ని ఓనర్స్ ని ఈ సంక్షేమ సంఘంలోకి తీసుకొచ్చే పని చేయాలని అన్నారు. కమిటీగా గౌరవ అధ్యక్షులు నూకల బలరాం, కర్రి నాగేశ్వరావు, గౌరవ సలహాదారునిగా శరత్ బాబు, అధ్యక్షునిగా మణికంఠ, ఉపాధ్యక్షులుగా సుబ్బారావు, గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బంగారం. గణేష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా స్వామి, లక్ష్మణ్, కోశాధికారిగా వై. నగేష్, కమిటీ మెంబర్లు ఉమామహేశ్వర రావు, నాగరాజు, పోలీనాయుడు, చరణ్, కృష్ణ, రాజు, జానికిరామ్, మురళి ఎన్నికైయ్యారు.

ఉత్తరాంధ్ర క్రేన్ ఆపరేటర్స్ సంక్షేమ సంఘం నాయకులు కొత్త కమిటీకి రూ.10వేలు ఫండ్ అందజేశారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల క్రేన్ ఆపరేటర్స్, ఓనర్స్, హెల్పర్స్, ఉత్తర ఆంధ్ర క్రేన్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

దాతకు చిత్రపటం బహుకరణ

నిత్యాన్నదానానికి రూ.10వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీస్వామి శాశ్వత నిత్యాన్న దాన ట్రస్ట్‌కు కాకినాడ వాసులు చెక్క వెంకటేశ్వరరావు,జ్యోతి దంపతులు లక్ష్మీ గణపతి ఎంటర్ ప్రైజస్ షాప్ పేరున ప్రతి ఏటా బాలబాలాజీ స్వామి కళ్యాణము జేష్ఠ శుద్ధ ఏకాదశి రోజున అన్నదానము నిమిత్తం రూ.10,116 ఆదివారం విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గ్రంధి మాధవి, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారు.

'రుద్రయ్య' ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామాభివృద్ధి కోసం బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం అంగర పిహెచ్‌సి ఆవరణలో నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ప్రజల సౌకర్యార్థం దాత బలుసు సుబ్బారావు భార్య బలుసు వసుంధర జ్ఞాపకార్థం రూ.50 లక్షలతో ఒక ప్రత్యేక బ్లాకు నిర్మాణానికి విరాళాన్ని అందజేశారు. నిర్మాణ పనులు చేపట్టేందుకు భూమి పూజ కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా గ్రామంలో చేస్తున్న సేవలను కొనియాడారు. అతి తక్కువ సమయంలో ప్రభుత్వ ఆవరణలో భవన నిర్మాణానికి అధికారుల నుంచి అనుమతులు తీసుకొచ్చిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులకు గ్రామ పెద్దలు, ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కపిలేశ్వరపురం దుర్గా పీఠాధిపతి భాస్కర్ స్వామీజీ, బలుసు జానకి రామయ్య, జెడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వెంకట సూర్యనారాయ, ఎంపిపి సత్యవేణి, దుర్గారావు, అంగర, పడమర కండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరలో పిహెచ్‌సిలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట , ఎంఎల్ఎ వేగుళ్ల

వైసిపి ప్రభుత్వంలో శెట్టిబలిజలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి ప్రభుత్వం శెట్టిబలిజలకు అధిక ప్రాధాన్యత కలిపించిందని ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు పేర్కొన్నారు. మామిడికుదురు బి సి సామాజిక భవనంలో కాండ్రేగుల శ్రీనివాస్ ఆధ్యక్షతన వైసిపి శెట్టి బలిజ నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎల్ సి మాట్లాడుతూ శెట్టి బలిజలు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. వైసిపి విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా బాలబాలాజీ ఆలయ చైర్మన్ చిట్టూరి రామకష్ణ స్వామివారి చిత్రపటం అందచేసి ఎంఎల్‌సిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బి.దొడ్డవరం సర్పంచ్ చెల్లుబోయిన రామశివసుబ్రహ్మణ్యం, పాశర్లపూడి సత్రం ఛైర్మన్ వాసంశెట్టి రామకృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు జోగి వెంకట రామకృష్ణ, యాండ్ర వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలోమాట్లాడుతున్న ఎంఎల్‌సి సూర్యనారాయణరావు

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ తదితరులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశకి-మండపేట

ఇటీవల మృతి చెందిన నియోజకవర్గంలోని పలు కుటుంబాల సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. స్థానిక 13వ వార్డులో గుత్తుల సత్తిబాబు, గుత్తుల కష్ణవేణి, 17వ వార్డులో దుగ్గిరాల రాజారావు, మండలంలోని మారేడుబాకలో కుడిపూడి గన్నెమ్మ, కొవ్వూరి సూరమ్మ, అర్తమూరులో నల్లమిల్లి సీతయమ్మ, రాయవరం మండలంలోని మాచవరంలో మల్లిడి ఆదినారాయణరెడ్డి, కపిలేశ్వరపురం మండలం లోని అంగరలో మచ్చా లక్ష్మణరావు, గుత్తుల నారాయుడు, పొలినాటి నారాయుడు, పడమరఖండ్రికలో సాగా పైనియ్య, కోల్లపల్లి రామకష్ణ, పెద్ద మసేను, వాకతిప్పలో బొమ్మితి భాస్కరరావు, కోరుమిల్లిలో మింగిన రామం, వింటి బేబిల కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాల సభ్యులకు ఎంఎల్ఎ వేగుళ్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కార్టూ'నిజం'



'ఎంపిఎస్' 24వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -మండపేట

స్థానిక ఎంపిఎస్ స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు వర ప్రకాష్ లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిభావంతులైన విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలు ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎంపిఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఐలమ్మ స్ఫూర్తితో రజకులు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీర నారీ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని జిల్లా అన్నంపల్లి రజక సంఘం పేర్కొంది. మండలంలోని అన్నంపల్లి గ్రామంలో రజకుల సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం బల్లల పూజ నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య భూ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన వీర నారీ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం మరియు వెట్టి చాకిరీ బానిసత్వాన్ని పారద్రోలాలంటే భూస్వాముల కబంధ హస్తాల్లో ఉన్న భూమి ప్రతి కుటుంబానికి భూమి దక్కాలని పోరాడిన ఐలమ్మ స్ఫూర్తితో రజకులు సంఘటితంగా పోరాటానికి సిద్ధం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రజక సంఘం సభ్యులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు తదితరులు

భవితా దీప్తి..బాలోత్సవ స్ఫూర్తి..

▸ రెండు రోజుల పాటు సందడే సందడి ▸ ఆటపాటలతో అలరించిన చిన్నారులు ▸ 32 విభాగాల్లో పోటీల నిర్వహణ ▸ విజేతలకు బహుమతుల ప్రదానం

ఆట పాటలతో మెప్పించారు... విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో ఔరా..! అనిపించారు. నాట్య మయూరాల్లా నర్తించారు... పాటల్లో మాకు మేటి ఎవరు? నాటకాల్లో మాకన్నా సాటి ఎవరు? అని చాటి చెప్పారు... భవిత మాదే భారత్ మాదే అంటూ ఆసల ఊసులతో ఉరిమే ఉత్సాహంతో వచ్చే యేడు మళ్లీ కలుద్దాం..అంటూ బాలోత్సవానికి వీడ్కోలు పలికారు. సృజన్మాకతకు సరైన వేదిక బాలోత్సవం అని రుజువు చేశారు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చారిత్రక, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరిగిన 'గోదావరి బాలోత్సవం' ఆదివారంతో ముగిసింది. రెండు రోజులుగా కళాశాల ప్రాంగణం బాలల కేరింతలతో మారుమోగింది. చివరి రోజు కోలాహలంగా...ఉత్సాహపూరిత వాతావరణంలో బాలోత్సవం ముగిసింది. ముగింపు వేడుక బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షులు వివిఎస్.కృష్ణకుమార్ అధ్యక్షతన జరిగింది. రాజమహేంద్రవరం మాజీ కమిషనర్ ఎం.జితేంద్ర, ప్రముఖ నాట్యాచార్యులు సప్పా దుర్గాప్రసాద్, శ్రీవెంకటేశ్వరా ఫైనాన్స్ అధినేత వేణుగోపాల్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎస్ఎస్ఎస్.శర్మ, ఎల్ఐసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.రామ్మోహనరావు, ప్రముఖ కవి డాక్టర్ అరిపిరాల నారాయణరావు, సంఘ సేవకులు మాటూరి సిద్ధార్థ, స్వామి యాడ్స్ అధినేత భాస్కర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ చైతన్యశేఖర్ తదితరులు మాట్లాడారు. మంచి సమాజం కోసం అవసరమైన మానవవనరులను అందించేందుకు ఇటువంటి బాలోత్సవాలు అవసరమన్నారు. రాబోయే కాలంలో ఆక్సిజన్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితుల్లోకి సమాజం నెట్టబడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు, వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా గోదావరి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్.రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి రెండు రోజుల కార్యకలాపాలను వివరించారు. 32 విభాగాల్లో 5,600 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్, అకడమిక్ కార్యక్రమాల నిర్వాహకులు కాశీ విశ్వనాథం, కృష్ణకుమార్, సాయిబాబా, విజయబాబు, జివిరమణ, ఉపాధ్యాయులు అరుణకుమారి, షరీఫ్ తమ అనుభవాలను పంచుకున్నారు. అమరావతి బాలోత్సవం నిర్వాహకులు టి.క్రాంతికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటుకున్న వారికి అతిథుల చేతుల మీదుగా ముగింపు సభలో మెమోంటోలు, మెడల్స్ అందించారు. కల్చరల్ విభాగంలోని క్లాసికల్ డ్యాన్స్‌లో జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతిని తొర్రేడు బ్లోస్సాం స్కూల్ విద్యార్థిని రియాన్షికా రాయుడు సాధించింది. లఘు నాటికలో వేమగిరి జడ్‌పిపి హైస్కూల్ విద్యార్థిని కె.జ్ఞానశ్రీ, జానపద నృత్యంలో శ్రీసాయి బాలాజీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రథమ బహుమతిని సాధించారు. కోలాటంలో జయకృష్ణపురం స్విట్జర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, విచిత్ర వేషధారణల పోటీలో కాటన్ పేట శ్రీశివనంద యుపి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థి పవన్ సందీప్, జానపద గీతాలాపనలో శ్రీరామ్‌నగర్ శ్రీగౌతమి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. దేశభక్తి, అభ్యుదయ గీతాలాపనలో శ్రీ గౌతమి ఇంగ్లీసు మీడియం స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. అకడమిక్ విభాగం కవితా రచనలో కడియపు సావరం మినర్వా ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని కె.స్వాతిప్రసన్న, కథా రచనలో చెముడులంక నేతాజీ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థి ధనలక్ష్మి, చిత్రలేఖనం జూనియర్స్‌లో రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకులం స్కూల్ విద్యార్థిని వి.శ్రీవాస్తత్స శ్రావణి, సీనియర్ విభాగంలో కాకినాడ పనసపాడు లిటిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థిని సిహెచ్.థశ్విక ప్రథమ బహుమతులను గెలుసుకున్నారు. పద్యం-భావం విభాగంలో హుకుంపేట జడ్‌పిపి హైస్కూల్ విద్యార్థిని టిహెచ్.సత్యవిష్ణు ప్రథమ బహమతిని సాధించింది. ప్రతి విభాగంలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. అలాగే వివిధ కార్యక్రమాలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారికి జ్ఞాపికలు అందించారు. ఁ విజేతలకు మెమోంటోలు, మెడల్స్‌ను ఎల్ఐసి సంస్థ, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్, మన్యం నవీన్ ఎలక్ట్రానిక్స్, కొకోకోల కంపెనీ, ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ గ్రడ్యుయేట్స్ అసోసియేషన్ అందచేశారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా ఆయా సంస్థల ప్రతినిధులను మెమోంటోలు అందించి సత్కరించారు.

నూతనోత్సవాన్ని నింపిన బాలోత్సవం

రెండు రోజుల గోదావరి బాలోత్సవం చిన్నారుల్లో నూతనోత్సవాన్ని నింపింది.ఆదివారం అకడమిక్, కల్చరల్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో చిన్నారులు చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అకడమిక్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో స్పెల్‌బి, కార్టూన్, చిత్రలేఖనం పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరిగాయి. వక్తృత్వం పోటీల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలోజూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించారు. అంతర్జాలంలో అన్వేషణ సీనియర్స్ విభాగంలోనూ, పద్యం భావం జూనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కథలు చెప్పడం, మట్టితో బొమ్మలు తయారీ అంశాల్లో పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కల్చరల్ విభాగంలో జానపద నత్యం విభాగంలో సీనియర్స్ పెద్ద ఎత్తున పాల్గొని కళా ప్రదర్శనలు ఇచ్చారు. స్టేజ్ 5 వద్ద సీనియర్ భాగంలో క్లాసికల్ డ్యాన్స్‌లతో చిన్నారులు ఆకట్టుకున్నారు. లఘు నాటిక, ఏకపాత్రాభినయం విభాగాల్లో పెద్ద ఎత్తున చిన్నారులు పాల్గొన్నారు. దేశభక్తి అభ్యుదయ జానపద గీతాలాపనలో తమ తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే సీనియర్స్ విభాగంలో బందాలుగా చేసిన కోలాటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే సీనియర్ విభాగంలో విచిత్ర వేషధారణ పోటీల్లో విద్యార్థులు వివిధ ప్రదర్శనలు చేశారు.

చిన్నారులతో నిండిపోయిన ముగింపు సభా ప్రాంగణం

విజేతలతో ముఖ్యఅతిథులు, నిర్వాహకులు

న్యాయ నిర్ణేతలకు జ్ఞాపికలు అందిస్తున్న అతిథులు

జ్ఞాపికలను అందిస్తున్న ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శర్మ

గురువుతో కలిసి ఫొటోకు ఫోజులిస్తున్న విద్యార్థినులు

నేరాలు ఘోరాలు

500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - కపిలేశ్వపురం

మండలంలో కోరుమిల్లి నదీపరీవాహక ప్రాంతంలోని సారా తయారీకేంద్రాలపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఎస్ఇబి సిఐ ఎంఎ.ఖాదిర్, ఎస్ఐ ఎ.సత్యవాణి ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. నిర్వాహకుని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. సారా తయారీకి ఉపయోగించే డ్రమ్ములు, వంట పాత్రలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ ఖాదిర్ తెలిపారు. ఈ దాడుల్లో అంగర ఎస్ఐ కె.పరదేశి, ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు.

30 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల్లో సారా స్థావరాలపై ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తన సిబ్బందితో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలిచేరు గ్రామ శివారు, మారిశెట్టి వారి గూడెం శివారు నాటు సారా రవాణా చేస్తున్న మట్ట దుర్గాప్రసాద్‌ను అదుపులో తీసుకున్నారు. 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎర్రపోతవరం లాకుల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన పిల్లి ప్రసాద్(28), అనపర్తి సావరానికి చెందిన డి.జాన్ (30) స్కూటర్‌పై యానాం నుంచి ద్రాక్షారామ వైపు వస్తున్నారు. వారు ఎర్రపోతవరం లాకుల వద్దకు చేరుకునే సమయానికి ద్రాక్షారామం నుంచి యానాం వైపు ఎరువుల లోడుతో వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వారిద్దరూ అక్కడికక్కడే మతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు.

నిందితులు నివసించిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

సామర్లకోటలో చోరీ ముఠా మకాం

ప్రజాశక్తి -సామర్లకోట

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి స్టేట్ బ్యాంకులో ఈ నెల 7న జరిగిన చోరీ కేసుతో సంబంధం ఉన్న ముఠా సామర్లకోటలో ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాకినాడ ట్రైనీ డిఎస్‌పి సాయిఈశ్వర్‌యశ్వంత్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించారు. సామర్లకోట -పిఠాపురం రోడ్డులోని ముస్లిముల ఏరియాలో ఐదుగురు సభ్యులు రూమ్ అద్దెకు తీసుకుని బ్యాంకు చోరీకి పాల్పడినట్టుగా అనుమానిస్తున్నారు. సామర్లకోట కోటబజార్ ఏరియా ముస్లిముల ఇంట్లో పది రోజులు పాటు అద్దెకు ఉన్నట్లుగా అనుమనిస్తున్నారు. ఈ మేరకు ఇంటిని పరిశీలించారు. అబ్దుల్లా అనే వ్యక్తి ఇంట్లో ఓ గదిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఐదుగురు సభ్యులు నెలకు రూ.3వేలకు అద్దెకు తీసుకున్నారు. పది రోజులపాటు ఇక్కడే ఉండి ఉత్తరకంచిలో రెక్కీ నిర్వహించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీంతో సుమారు రెండు గంటల పాటు ఈ గదిని పోలీసులు పరిశీలించారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మలేరియా అధికారి భాస్కరరావు

వాతావరణంలో మారుతున్న పరిస్థితులను బట్టి వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవగాహన ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) ఎస్.భాస్కరరావు అన్నారు. సీజన్లో ప్రధానంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులతో పాటు విషజర్వాలు ప్రబలే అవకాశం ఉన్నందున దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. నీటి నిల్వ లేకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలి.వర్షాకాలం వచ్చే సరికి నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను వివరించారు.

మలేరియా, డెంగ్యూ ఎలా వ్యాపిస్తుంది. మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి

డెంగ్యూ వ్యాపించే ఆడ ఎడిస్ దోమ శుభ్రమైన నీటిలో పెరుగుతుంది. ఈ దోమ కుట్టిన వారం రోజులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే డెంగ్యూగా పరిగణించాలి. వ్యాధిగ్రస్తులకు రక్తకణాలు (ప్లేట్లెట్స్) తగ్గి పరిస్థితి విషమించే ముప్పు ఉంది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యు సోకుండా చూసుకోవచ్చు. ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పరిసరాల్లో నీరు నిలిస్తే ఆయిల్ బాల్స్ చల్లాలి. కాకినాడ జిల్లాలో 2019లో 513, 2020లో 72, 2022లో 496 కేసులు, 2023లో 224, ఈ ఏడాది ఇప్పటి వరకు 6 కేసులు వెలుగులోకి వచ్చాయి. అప్రమత్తంగా లేకుంటే కేసుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

వ్యాధుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతేడాది ప్రతి ఇంటిలోనూ ఒకరికి వ్యాధులు సోకి ఆస్పత్రులలో చికిత్స పొందారు. ఈ ఏడాది కూడా వ్యాధుల ముప్పు పొంచి ఉన్న తరుణంలో ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇంటిలోని, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ కాలంలో దోమల వద్ధి ఎక్కువగా ఉంటుంది. పరిసరాల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. పూలకుండీలు, వాటర్ ట్యాంకుల్లో నీటిని శుభ్రం చేయాలి. ఇంటి చుట్టుపక్కల పాత టైర్లు, తాగి పాడేసిన కొబ్బరి బోండాలు ఉండకుండా చూసుకోవాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేయడం మంచింది.

డయేరియా రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి

కలుషిత నీటిని తాగడం, ఆహారాన్ని తినడం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉంటుంది. వర్షాలకు ఇంటి పరిసరాలు చిత్తడిగా మారి ఈగలు పెరుగుతాయి. ఈగలు మనం తినే ఆహార పదార్థాలపై వాలి కలుషితం చేస్తాయి. దీంతో ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకకుండా పరిసరాల శుభ్రతను పాటించాలి. ఇంట్లోకి ఈగలు రాకుండా జాలీ వంటివి ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ ఆహార పదార్థాలు, ద్రవపదార్థాలు పడేయకూడదు. వేడి పదార్థాలను తీసుకోవడం మంచింది.

వైరస్‌ల ప్రభావంతో వచ్చే జర్వాలు వాటి ప్రభావం ఎలా ఉంటుంది

వర్షాలు కురిసే సమయంలో వైరస్ ప్రభావం ఎక్కువ ంటుంది. దగ్గు, జలుబుతో మొదలై జ్వరం వస్తుంది. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఎక్కువై ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. వృద్ధుల్లో శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఆయాసం పెరుగుతుంది. చిన్నపిల్లల్లో జ్వరం ఎక్కువగా వస్తే మూర్ఛపోయే అవకాశాలు ఉంటాయి. నిల్వ ఉన్న పదార్థాలు తినకూడదు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించడం వల్ల వైరస్‌లు వ్యాపించవు. కలుషితమైన నీటిని తాగడం వల్ల కూడా శరీరంలోకి వైరస్ వ్యాపిస్తుంది. స్వచ్ఛమైన నీటిని తాగాలి.

సీజన్ వ్యాధుల నివారణ కోసం చేపడుతున్న చర్యలేమిటి

కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నాము. క్షేత్ర స్థాయిలో పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల్లో డెంగ్యూ ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉంచాము. డెంగీ కేసులున్న చోట 50 నుంచి 60 ఇళ్ల పరిధిలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే, యాంటీ లార్వా గాలిలో మందు పిచికారీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడంతోపాటు పిహెచ్‌సి, సిహెచ్‌సిల పరధిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకుల్లో బ్లీచింగ్ వేసి శుభ్రం చేస్తున్నాము. వైద్య సిబ్బందిని, ఆంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

యానాం వార్తలు

ఆట్యా పాట్యలో షణ్ముకప్రియకు బంగారు పతకం

ప్రజాశక్తి - యానాం

జాతీయస్థాయిలో జరిగిన ఆట్యాపాట్యా గేమ్స్‌లో యానాం నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని చింతా దుర్గలక్ష్మిషణ్ముఖప్రియ బంగారు పతకం కైవసం చేసుకుందని విద్యా సంస్థల చైర్మన్ నల్లం నాగబాబు తెలిపారు. ముంబైలో ఈనెల 9నుంచి 11వరకూ ఈ జాతీయ స్థాయి పోటీలు జిరగాయన్నారు. అండర్-14 బాలికల విభాగంలో పుదుచ్చేరి జట్టు తరుపున పాల్గొన్న షణ్ముఖప్రియ ప్రతిభ కనబర్చి బంగారు పతకం కైవసం చేసుకుందని తెలిపారు. బాలిక తండ్రి చింతా వెంకన్న వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో ప్రత్యేక తర్ఫీదు ఇచ్చారు. పాఠశాల కూడా పూర్తి సహకారం అందించడంతో విద్యార్థి బంగారు పతకం సాధించిందని నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా బాలికను పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, నల్లం విద్యా సంస్థల చైర్మన్ నల్గం నాగబాబు, ఎన్ఆర్ఐ చింతా గణేష్, శివ తదితరులు అభినందించారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

పలుగ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ ఆదివారం శ్రీకారం చుట్టారు. కనకాల పేట, మెట్టకూరు, ఫరంపేట, సుభద్ర నగర్, మొండి వారి వీధిలో డ్రెయినేజీల ఆధునికీకరణ, రోడ్ల నిర్మాణం, ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పలు గ్రామాల్లో విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో తన సొంత ఖర్చులతో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాల్లోనూ త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రాంతీయ పరిపాలనాధికారి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన యునైటెడ్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి - యానాం

నూతనంగా ఎన్నికైన యునైటెడ్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ కారుమూరి పవన్ దుస్సాలువాతో ఎంఎల్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బొంతు సత్య శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ దాసరి కళ్యాణ్‌బాబు, సెక్రటరీ రత్ననాయుడు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం, జాయింట్ ట్రెజరర్ పి.జయపాల్, కో-ఆర్డినేటర్ ఎ.విజయలక్ష్మి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేటలో వైఎస్ఆర్ ఆసరా చెక్కులను ఆదివారం మాజీ మంత్రి, వైసిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసింహం మాట్లాడారు. మహిళల కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మఒడి వంటి పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు. భారతదేశంలోనే ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం ఎవరూ లేరన్నారు. మండలంలోని 1,818 స్వయం సహాయక సంఘాలకు విడుదలైన రూ.16.39 లక్షల వైఎస్సార్ ఆసరా చెక్కును మహిళలకు అందజేశారు.

పసుపల్లి నుంచి వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-అంబాజీపేట



కార్యక్రమంలో పాల్గొన్న విత్తనాల, వైసిపి శ్రేణులు

తారాంప్ప సెంటి మెంట్ గా వైసిపి మండలం నూతన కన్వీనర్ విత్తనాల శేఖర్ పరిచయ ప్రచార కార్యక్రమం ఆదివారం పసుపల్లి నుంచి ప్రారంభించారు. శేఖర్ ముందుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో నాగవరపు నాగరాజు, పేరి శ్రీను, వక్కలంక రాధాకృష్ణ, చప్పిడి రాజు, మండల వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

కరాటే పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి అమలాపురం

అమలాపురం పట్టణం దుడ్డివారి అగ్రహారం ఒసి క్లబ్ లో జరిగిన 4వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్విటేషనల్ ఛాంపియన్ షిప్-2024 కరాటి పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. కరాటీ పోటీలను రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు . ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆర్గనైజేషన్ పడాల అంజి(అమలాపురం), గ్రాండ్ మాస్టర్ ఎంఎం. హైదర్ ఆలీ (విశాఖపట్టణం), పి.చంటి రాజు, చిక్కాల పనసయ్య (ముమ్మిడివరం) క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, టిడిపి కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరరావును సత్కరిస్తున్న సత్యానందరావు

మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మల్లేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-ఆలమూరు

మండల శాలివాహన సంఘ నూతన అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన మల్లవరపు మల్లేశ్వరరావు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావును వాడపాలెంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఆయన మల్లేశ్వరరావును దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అలాగే మండల టిడిపి నాయకులు కూడా ఆయనతో కలసి సంఘ అధ్యక్షున్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు ఈదల సత్తిబాబు, రామానుజల శేషయ్య, ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్ కుమార్, ఈదల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నరసింహారావుకు పరామర్శ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మాతృ వియోగంతో బాధపడుతున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు, కుటుంబ సభ్యులను ఆ పార్టీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గంటి హరీష్ మధూర్ ఆదివారం పరామర్శించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని టిఆర్.నగర్ లోని నరసింహారావు స్వ గృహం నందు ఆయన కుటుంబ సభ్యులైన జానికి రామ్ సోదరి అల్లాడి రమణీలను పరామర్శించారు. అనంతరం తాడి పొన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పరమట వీరారాఘవులు, గుత్తుల సాయి ఆకుల రామకృష్ణ, అమలాపురం వైసిపి నేత ఒంటెద్దు వెంకయ్యనాయుడు గోదాసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో గల న్యూ లైఫ్ సెంటర్ మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. దుబాయ్ లోఉన్న రాణి సహకారం తో అన్న దాన కార్యక్రమం నిర్వహించామని అధ్యక్షులు నూతన పాటి అప్పల కొండ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. అంతర్జాతీయ అధికార ప్రతినిధి పిట్ట అప్పారావు మాట్లాడుతూ మానవ హక్కుల సంఘం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంద న్నారు ఈ కార్యాలయం ఆంధ్రాలోని కర్నూల్‌లో, కేంద్ర కార్యాలయం ఢిల్లీలో ఉందని తెలియజేశారు. న్యాయం కోసం రాష్ట్ర, కేంద్ర మానవ హక్కుల కమిషన్లకు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కుంచే నాను బాబు, వలీభాష, కచ్చాకృష్ణ, కూరటి విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం

దస్తావేజు పోయినవి

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, గొల్లప్రోలు, కరణంగారి తోట, డో.నెం. 5-135రు కాపురస్తులు విశ్వనాధుల రామకృష్ణ గారి భార్య **విశ్వనాధుల వీరలక్ష్మి** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్థికి సంబంధించి ది. **04-09-2023**వ తేదీన పిఠాపురం సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన సవరణ దస్తావేజు నెం. **8259/2023**ను జెరాక్స్ తీసుకొను నిమిత్తం ది.26-01-2024 తేదీన మా ఇంటి నుండి రాయవరం రోడ్డులో M.R.O. ఆఫీసు దగ్గరలో గల జెరాక్స్ షాపుకు తీసుకొనివెళ్తుండగా మార్గమధ్యంలో పడిపోయినది. సదరు సవరణ దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

విశ్వనాధుల వీరలక్ష్మి
W/o. రామకృష్ణ, డో.నెం.5-135
కరణంగారి తోట, గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9494903540